

## కళలు, సంస్కృతికి పుట్టినిల్లు

కళలను ప్రోత్సాహంతోనే యువతకు అవకాశాలు

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

2




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

గురువారం | 13 | నవంబర్ | 2025 | పేజీలు: 08




శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ డిసెంబర్ 20 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.

# నాణ్యతలో రాజీ లేదు

## తేడా వస్తే ఉపేక్షించం

### యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





**ములుగు, అక్షిత ప్రతినిధి :** శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ డిసెంబర్ 20 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.బుధవారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 11 గంటల 30 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సి,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి ..మిగతా 2లో

## వైద్య సేవల్లో నల్గొండ టాప్

ప్రసవాల్లోనూ అగ్రగామి

రూ.30 లక్షలతో ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల జారీ కేంద్రం

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్:** ప్రసవాల నిర్వహణలో నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి రాష్ట్రంలోనే ముందుందని అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 30 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల జారీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉస్మానియా, గాంధీ తర్వాత ఎక్కువగా ప్రసవాలు నిర్వహించే అతిపెద్ద ఆస్పత్రిగా నల్గొండ జిజిహెచ్ పేరుపొందిందని, ప్రతినెల 700 నుండి 800 వరకు ప్రసవాలు చేయడం ..మిగతా 2లో



## 12 నుంచి వయో వృద్ధుల వారోత్సవాలు

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట, అక్షిత ప్రతినిధి : నారాయణ పేట జిల్లాలో ఈ నెల 12 నుంచి 19 వరకు నిర్వహించే వయోవృద్ధుల వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ సంచిత్ గా%శీ%గ్వర్ తో కలిసి వయో వృద్ధుల వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 12 నుంచి 19 వరకు వారం రోజుల పాటు వారోత్సవాలు కొనసాగుతాయని ఆమె తెలిపారు.జిల్లాలోని వయో వృద్ధులు వారోత్సవాలలో భాగస్వాములు ..మిగతా 2లో



## సజావుగా పంట కొనుగోళ్లు

విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా బోధించేందుకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

భూభారతి రెవెన్యూ దరఖాస్తుపై క్షేత్రస్థాయి విచారణ

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

7



# కళలు, సంస్కృతికి పుట్టినిల్లు

## కళలను ప్రోత్సాహంతోనే యువతకు అవకాశాలు

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** మహబూబ్ నగర్ జిల్లా కవులకు కళాకారులకు, కళలకు, మరియు సంస్కృతికి పుట్టినిల్లు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన సాంస్కృతిక పోటీలు %-% 2025 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మహబూబ్ నగర్ జిల్లా నుంచి అనేక మంది కవులు, కళాకారులు ఉన్నత స్థాయికి చేరుకున్నారని, యువత తమ ప్రతిభను మరింత పదును పెట్టుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలి" అని ఆయన పేర్కొన్నారు. చదువుతో పాటు విద్యార్థులు కళలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని తమ ప్రతిభను వెలుగులోకి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే మీడియా ప్రతినిధులను ఉద్దేశించి, ఇలాంటి "సామాజిక కార్యక్రమాలను , ప్రతిభను వెలికితీసే ఇలాంటి వేదికలను , సామాజిక బాధ్యతగా భావించి సేవా భావంతో ప్రచారం చేయాలి" అని ఆయన సూచించారు. అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, అధికారులు, యువజన శాఖ ప్రతినిధులు, కళల విభాగ గురువులు, విద్యార్థులు , యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య సేవల్లో నల్గొండ టాప్



**మొదటి పేజీ తరువాయి...**

జరుగుతున్నదని ఆయన తెలిపారు. గతంలో ఉన్న సదరం శిబిరం కేంద్రంలో ఎలాంటి సౌకర్యాలు ఉండేవి కాదని, సౌకర్యాల లేమితో వైకల్యం కలిగిన వారు అనేక ఇబ్బందులను ఎదుర్కోవడాన్ని దృష్టిలో ఉంచుకొని 30 లక్షల రూపాయల వ్యయంతో నూతన భవనాన్ని నిర్మించి వికలాంగులకు కొత్త భవనంలో తాగునీరు, టాయిలెట్స్, ర్యాంపు,ఇతర అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. వైకల్యం కలిగిన వారు ఇక ప్రతివారం ఎలాంటి ఇబ్బంది లేకుండా సర్టిఫికెట్లు పొందవచ్చని అన్నారు. ఇప్పటివరకు దృవపత్రాలు రాని వారికి ధ్రువపత్రాలు జారీ చేయడం జరుగుతుందని, సదరం ధ్రువ పత్రాల ఆధారంగా పెన్షన్ రాని వారికి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలు ఏ ఇతర ఆస్పత్రిలో లేవని , ఆసుపత్రిలో అన్ని అధునాతన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో భాగంగా ఇటీవలే బేబీ వార్మ్స్, లాప్రోస్కోపిక్ మిషన్ వంటివి ఏర్పాటు చేయడం జరిగిందని, రెండు, మూడు లక్షల రూపాయల విలువ చేసే ఆపరేషన్లు సైతం ఉచితంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో చేస్తున్నామని,ఇవి సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఇంకా ఆసుపత్రికి అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని,అవసరమైతే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సహకారం అందిస్తామని చెప్పారు. ప్రసవాల కోసం ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి రావాలని, ఇందుకు ఆశ, అంగన్వాడీ, ఆస్పత్రికి సిబ్బంది, అంబులెన్స్ వాహనాల డ్రైవర్లు, డాక్టర్లు కృషి చేయాలని మంత్రి అన్నారు. వైద్య సేవలలో నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని రాష్ట్రంలోనే నంబర్ వన్ గా నిలపాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, జిల్లా ఆస్పత్రి సూపరింటిండెంట్ అరుణ కుమారి, ఆర్ఎంవో, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతలో రాజీ లేదు



**మొదటి పేజీ తరువాయి...**

అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., ఎస్.పి. శబరిష్ పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సి,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ లు మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను మంత్రులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం మంత్రులు మేడారం హరిత కాకతీయ హెూటల్ లో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లతో కలసి సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులు, గుత్తేదార్లతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతి, మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై కూలంకషంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మేడారం లో కోనసాగుతున్న అభివృద్ధి పనులపై, ప్రాకారం లోపల,సివిల్ పనులు, గద్దెల ఎత్తు పెంచడం, నిర్మాణం , ప్రధాన ద్వారాలు, ఆర్చ్, 4 వాచ్ టవర్లు, ప్రాకారనికి చుట్టూ సిసి రోడ్డు పనులను సమాంతరంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. దీనికితోడుగా గ్రీనరీ, ప్లాంటేషన్ చేయాలన్నారు. కావలసిన గ్రానైట్ వేగవంతంగా తెప్పించుకోవాలని అన్నారు. మెన్ మెటీరియల్ పెంచి 24 గంటలు పనులు జరగాలన్నారు. మేడారంలో రోడ్డు నిర్మాణ పనులు డివైడర్లు, ప్లాంటేషన్ తో సహా నెల రోజుల్లో పూర్తి కావాలి. మాస్టర్ ప్లాన్ లో భాగంగా మొదటి విడతలో క్యూ లైన్ షెడ్స్, 4 రోడ్డు లైన్ల విస్తరణ, టెంపర్ అభివృద్ధి, గద్దెల వద్ద భక్తుల కెపాసిటీ 3 వేల నుండి 10 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. 19 ఎకరాలు భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి కోరిన విధంగా జంపన్నవాగుపై చెక్ డ్యామ్ ల ఏర్పాటుకు ఇరిగేషన్ అధికారులు తక్షణమే ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. శాశ్వత బస్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదించాలని, పర్యాటక శాఖ ద్వారా జంపన్నవాగు అభివృద్ధి, సుందరికరణ ప్రతిపాదనలు సిద్ధం చెయాలన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా 4 అధునాతన పశు వదశాలల ఏర్పాటు చేయాలని తెలిపారు. మేడారం చుట్టుప్రక్కల రహదారులకు మరమ్మతులు చేయాలి. మేడారం కు వచ్చే ప్రధాన రహదారిలో ఎలాంటి అడ్డంకులు ఉండకుండా ప్రధాన రహదారిలో అక్కడక్కడ మిగిలి ఉన్న పనులతో పాటు మల్లంపల్లి బ్రిడ్జి, కటాక్షపూర్ బ్రిడ్జిపై ప్రత్యేక శ్రద్ధ చూపి డిసెంబర్ 15 లోగా పూర్తి కావాలని నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించేందుకు ఈ నెల 22 న వస్తామని, నిర్దేశిత ఆయా పనులు పూర్తి కావాలని అన్నారు. నాణ్యతతో రాజీపడేది లేదని, తేడా వస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జాతరకు పక్షం రోజుల ముందుగానే అన్ని పనులను పూర్తి చేస్తామని, గిరిజన పూజార్ల సూచన మేరకే పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని అన్నారు. ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తి చేస్తామని అన్నారు. వచ్చే రెండు వందల సంవత్సరాల కాలం పాటు శాశ్వతంగా నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, 25 రోజుల క్రితం పనులు ప్రారంభం కాగా ఆయా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, భవిష్యత్ లో 10 కోట్ల మంది భక్తులకు సరిపోయే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. మేడారంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మేడారం మాస్టర్ ప్లాన్ పై త్వరలో ముఖ్యమంత్రి సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఎంత డబ్బు ఖర్చు అయినా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గిరిజనుల సాంప్రదాయాలకు అనుగుణంగా అమ్మవార్ల గద్దెల ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని, అన్ని పనులను పూర్తి చేసి రానున్న మేడారం మహా జాతరను విజయవంతం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని, గతంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలను నేటి ప్రజా ప్రభుత్వం చేస్తున్నదని వివరించారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, రాష్ట్ర పండుగగా గుర్తించిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగ గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయకుండా నిర్ధేశించిన సమయంలో సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు.

రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఏ. లక్ష్మణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మ వాళ్ళను దర్శించుకుని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ దేవుళ్ళ ప్రాంతాలలో గిరిజనుల సాంప్రదాయ పద్ధతి ప్రకారమే గద్దెల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని, గిరిజనుల అస్తిత్వం, ఆత్మగౌరవానికి విలువలు ఇస్తూనే పనులు చేపడుతున్నట్లు, మరో వారం రోజుల్లోగా గద్దెల ప్రాంతం ఒక రూపానికి వస్తుందని వివరించారు. భక్తులు విశ్వాసం నమ్మకంతో అమ్మవార్లను దర్శించుకోవడానికి వస్తున్నారని, వారి విశ్వాసం దెబ్బ తినకుండా ఆదివాసీల అస్తిత్వం కాపాడుకుంటూ పనులు పూర్తి చేస్తామని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి అనుకున్న సమయంలోగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.

అనంతరం సాయంత్రం 3 గంటల 40 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.హారీష్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.హారీష్, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., ఎస్ పి శబరిష్, డిఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) సి హెచ్ మహేందర్ జి, (స్థానిక సంస్థలు) సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ అండ్ బి, పిఆర్ ఈఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 12 నుంచి వయో వృద్ధుల వారోత్సవాలు

**మొదటి పేజీ తరువాయి...**



కావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో డీ పీ ఆర్ వో రషీద్,డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శైలజ, ఎఫ్ ఆర్ ఓ సాయి, డీ సీ పీ వో కరిష్మా పాల్గొన్నారు. కాగా వారోత్సవాలలో భాగంగా ఈ నెల 12 న ప్రారంభోత్సవ వేడుక,13 న వయో వృద్ధులకు ఆటల పోటీల వినోదాల కార్యక్రమాలు,14న ఉచిత ఆరోగ్య శిబిరం,15న వాకతాన్ సీనియర్ సిటిజన్ హక్కుల పై అవగాహన ర్యాలీ,17న జిల్లా స్థాయి లో వృద్ధుల చట్టాలపై ఆరోగ్యం,చురుకైన వృద్ధాప్యం పై అవగాహన కార్యక్రమం,18న గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధుల అవగాహన కార్యక్రమం,19న జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం నిర్వహణ తో వారోత్సవాలు ముగుస్తాయని ఎఫ్ ఆర్ ఓ సాయి తెలిపారు.

# ఆశ..అత్యాశలే సైబర్ నేరగాళ్ల ఆయుధాలు

**డబ్బులు పోయాక బాధపడడం కంటే అవగాహనతో వ్యవహరించి జాగ్రత్త పడండి**

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



**నారాయణపేట, అక్షిత ప్రతినిధి :** "విలాస వంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని,రక రకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజల నుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారని, ఇలాంటి నూతన స్కీం ల పట్ల,నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందనీ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీ ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రస్తుత సైబర్ నేరాలు జరుగుతున్న తీరు,సైబర్ నేరాలకు ప్రజలు గురైతున్న విధానం, ప్రజలు సైబర్ నేరాలకు గురి కాకుండా జాగ్రత్త పడాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది అని తెలిపారు. మొబైల్ కు లేదా సోషల్ మీడియా ఫ్లాట్ పామ్ లో అనేక కంపెనీల పేర్లతో బ్లూ లింక్ ద్వారా ఫైల్ వస్తుందని దానిని ఇంస్టాల్ చేసుకున్నాక అప్లికేషన్ లో రిజిస్టర్ అయిన తరువాత ఒక వాట్సాప్ గ్రూపు కు యడ్ చేస్తారని,వారు అంతకు ముందు పెట్టినా ఇన్వెస్ట్మెంట్, వచ్చినా ప్రాఫిట్ కు సంబంధించిన నకిలీ పత్రాలను గ్రూపు లో షేర్ చెయ్యగా వాటిని నమ్మీ మొబైల్ వినియోగ దారులు ఇన్వెస్ట్మెంట్ పెట్టడం జరుగుతుందని,మొదట చిన్నా చిన్న అమౌంట్ కు లాభాలు వెంటనే ఇస్తారని, ఎక్కువ అమౌంట్ పెట్టాక రెస్పాండ్ కారని,అలాగే ఇంకో విధానంలో నెక్ట్ లెవెల్ అంటూ ఎక్కువ అమౌంట్ తో ఎక్కువ సంఖ్యలో ఒకరి క్రింద ఒకరిని జాయినింగ్ చెపిస్తూ,వీక్ ఎండ్ లలో సక్సెస్ మీటింగ్ లు పెడుతూ ఎక్కువ మందిని జాయిన్ చేపించిన వారిని సత్కరిస్తూ మరింత ఎక్కువ మందిని జాయిన్ చేసేలా ప్రోత్సహిస్తారని,ఎక్కువ సంఖ్యలో ప్రజలు జాయిన్ అయి భారీగా పెట్టుబ డులు పెట్టాక ఒకే సారి కంపని ఎత్తేస్తారని,ప్రజలు ఒక్క ముఖ్య విషయం గుర్తుంచుకోండి. ఎవరూ ముఖ్యంగా మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరు.మనల్ని నమ్మించి,మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి,మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే వారి పని.

**మన ఆశ, అత్యాశ వారి ఆయుధాలు.**

కాబట్టి ఇలాంటి నేరాల పట్ల, మొబైల్ ఫోన్లను చూసే మనకు పేస్ బుక్,వాట్సాప్, టెలిగ్రామ్,ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్,ఈమెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఈ కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగకండి, తొందరపడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోకండి. ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో పిర్యాదు చెయ్యాలని.ఆలస్యం విషం, అత్యాశ కొంప ముంచుతుందనే నానుడి మాటలను మనసా వాచా కర్మణా నమ్మండి" అని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు . జిల్లాలో జరుగుతున్న సైబర్ నేరాలను జిల్లా సైబర్ సెక్యూరిటీ టీమ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధితులు వెంటనే పోలీస్ స్టేషన్ లలో సైబర్ వారియర్స్‌ను కలిసేలా చేసి సంబంధిత బ్యాంకు వారితో మాట్లాడి అమౌంట్ ను హోల్డింగ్ చెపించడం,గ్రామాలలో సైబర్ వారియర్స్ ద్వారా ప్రజలకు అవేర్నెస్ కల్పించడం జరుగుతుందని అన్నారు.

# బి ఎస్పి మండల అధ్యక్షుడిగా నకిరేకంటి నరేష్

**రామన్నపేట అక్షిత ప్రతినిధి** బహుజన్ సమాజ్ పార్టీ రామన్నపేట మండల అధ్యక్షుడు నకిరేకంటి నరేష్ నియమితులయ్యారు.రామన్నపేట లో ముఖ్య నాయకుల సమావేశంలో బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీకాంత్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు కత్తుల కాన్షీరామ్ ఆధ్వర్యంలో నరేష్ ను నియమించారు. అనంతరం నూతన మండల అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ ప్రజా, రైతు మండలంలో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి



తీసుకెల్లి పరిష్కరించేలా బి సి,ఎస్సి, ఎస్టి, మైనార్టీ తో బహుజన రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంతో బిఎస్పి బలోపేతానికి కృషి చేస్తానని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజక వర్గ ఇన్చార్జి గూని రాజు, ఉపాధ్యక్షుడు పావురాల నరసింహ ఉన్నారు.



# గీతం ఆర్కిటెక్చర్ స్కూల్‌ను సందర్శించిన పాఠశాలల విద్యార్థులు

**పాల్గొన్న కేంద్రీయ విద్యాలయం (గోల్కొండ, బోయిన్ పల్లి)**

**సంగారెడ్డిలోని సెయింట్ ఆంథోనీ కళాశాలలు**

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** విద్యాపరమైన ప్రోత్సాహక కార్యక్రమంలో భాగంగా,కేంద్రీయ విద్యాలయం (గోల్కొండ,బోయిన్ పల్లి)లతో పాటు సంగారెడ్డిలోని సెయింట్ ఆంథోనీ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థులు ఇటీవల హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ను సందర్శిం చారు.ఓపెన్ హౌస్ లో భాగంగా,సందర్శించడానికి వచ్చిన 11,12వ తరగతి విద్యార్థులకు ముఖాముఖి ప్రదర్శనల ద్వారా నిర్మాణ అభ్యాసంపై సృజనాత్మక, లోతైన అవగాహనను కల్పించారు.గీతం ఆర్కిటెక్చర్ అధ్యాపకులు, విద్యార్థులతో వారు మాట్లాడి, స్టూడియో సంస్కృతి, డిజైన్ ప్రక్రియలు,సృజనాత్మక




సమస్య పరిష్కారంపై విలువైన సమాచారాన్ని పొందారు.ఈ సందర్శన ఉత్సుకతను రేకెత్తించడంతో పాటు యువ అభ్యాసకులలో ఆర్కిటెక్చర్‌ను సృజ నాత్మక,విద్యాపరమైన అంశంగా ఎంపిక చేసుకోవ డానికి ప్రేరణనిచ్చింది.వారి ఉత్సాహభరి తమైన



భాగస్వామ్యం డిజైన్ ఆధారిత విభాగాలపై పెరుగు తున్న ఆసక్తిని, అనుభవపూర్వక అభ్యాస విలువను ప్రతిబింబించింది.తదుపరి తరం డిజైనర్లు, ఆవిష్కర్తల ను ప్రేరేపించడానికి గీతం యొక్క నిబద్ధతను ఈ చొరవ చాటిచెబుతోంది.

# రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

**మక్తల్ సీఐ రామ్ లాల్**



**మక్తల్, అక్షిత ప్రతినిధి :** నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్‌లాల్ ఆధ్వర్యంలో నేడు ఆటో, జీప్,బొలెరో మరియు ఇతర ట్రాన్స్‌పోర్ట్ వాహన డ్రైవర్లకు అవగాహన మరియు కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సంద ర్భంగా సీఐ రామ్‌లాల్ మాట్లాడుతూ ఇటీవల కొన్ని ప్రాంతాల్లో వాహనాలు కెపాసిటీకి మించి ప్రయాణికులను తీసుకువెళ్తున్న ఘటనలు గమనించామని, ఇలాంటి చర్యలు డ్రైవర్లకూ, ప్రయాణికులకూ ప్రాణహానికరమని హెచ్చరించారు. ప్రతి డ్రైవర్ రోడ్డు భద్రత నియమాలు కచ్చితంగా పాటించాలి, వాహనాల సరైన మెయింటెనెన్స్ చేయాలి, ఓవర్‌లోడ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అలాగే మితిమీరిన వేగంతో వాహనాలు నడప రాదని తెలిపారు.ఇకపై వాహనాలలో ఎవరు కెపాసిటీకి మించి ప్రయాణికులను తీసుకువెళ్తే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వాహనాలను సీజ్ చేయడమో మరియు లైసెన్స్ రద్దు చేయడము జరుగుతుందని సిఐ రామ్ లాల్ తెలిపారు.అలాగే ప్రజలు కూడా తమ ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని,ఓవర్ లోడ్ వాహనాల్లో ప్రయాణించవద్దని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,డ్రైవర్ల సంఘ ప్రతినిధులు మరియు పలువురు వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ప్రమాదాలకు కేరాఫ్ గా అనధికార క్రాసింగులు

**అతి వేగంగా దూసుకొచ్చే వాహనాలతో పొంచిఉన్న ముప్పు**

**మునగాల మండల పరిధిలో పలు అనధికార క్రాసింగులు**

**పట్టించుకోని నేషనల్ హైవే పెట్రోలింగ్ అధికారులు**



**సూర్యాపేట, అక్షిత బ్యూరో :** సూర్యాపేట జిల్లా మునగాల మండల పరిధిలోని 65వ, జాతీయ రహదారిపై మాధవరం నుండి ఆకుపాముల వరకు అనేక ప్రాంతాల్లో రోడ్డు క్రాస్సింగ్ చేయడానికి అనధికార క్రాసింగ్లు ఏర్పాటు చేసి ద్విచక్ర వాహనాలతో రోడ్డు దాటుతున్న పరిస్థితులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. బరాఖత్ గూడెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వం స్వామి దేవాలయం ఎదురుగా, మునగాల మండల కేంద్రంలో పెట్రోల్ బంక్ సమీపంలో,కెనరా బ్యాంక్ సమీపంలో జాతీయ రహదారిపై అనధికార క్రాసింగ్ ఏర్పాటు చేసి వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో నేషనల్ హైవే పై అత్యంత వేగంగా దూసుకొచ్చే వాహనాలు ఢీ కొని ప్రమాదాలు జరిగే ముప్పు పొంచి ఉంది.అయినా నిత్యం జాతీయ రహదారిపై పెట్రోలింగ్ చేసే హైవే పెట్రోలింగ్ సిబ్బంది వీటిపై స్పందించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇప్పటికైనా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు స్పందించి మునగాల మండల పరిధిలోని మాధవరం నుండి ఆకుపాముల వరకు ఏర్పాటు చేసిన అనధికార క్రాసింగులపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు కోల్పోక ముందే వాటిని మూసివేసి, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## హలో బిసి చలో కామారెడ్డి

**బిసి ఆక్రోశ సభను విజయవంతం చేయాలి**



వరంగల్, అక్షిత బ్యూరో: కామారెడ్డి సాక్షిగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్ అమలు చేయుట కొరకు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చేస్తున్న 42 శాతం రిజర్వేషన్ అమలు కొరకు బిసి ల ఆక్రోషణ సభను విజయవంతం చేయాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థానిక నాయకత్వం ఆధ్వర్యంలో పోస్టర్లు ఆవిష్కరించారు. కామారెడ్డి బీసీ ఆక్రోష సభ పోస్టర్ను ఆవిష్కరించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయుటకు 9వ షెడ్యూల్లో చేర్చాలని కామారెడ్డి డిక్లరేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 15 నవంబర్ న కామారెడ్డిలో జరగబోయే బీసీ ఆక్రోశ సభ లో వరంగల్ జిల్లా లోని బీసీ, ఎస్సీ, ఎస్టి ప్రజలు విద్యావంతులు మేధావులు వివిధ సామాజిక వేదికలలో పనిచేస్తున్న నాయకులు విద్యార్థులు మహిళలు రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని 42 శాతం బీసీ రిజర్వేషన్లను విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థల ఎన్నికలలో సాధించుకోవాలని బీసీ ఎస్సీ ఎస్టీ- జాక్ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ డాక్టర్ చందా మల్లయ్య పిలుపునిచ్చారు. ఈ సభకు వివిధ సంఘాలకు చెందిన విశ్రాంత ఉద్యోగులు బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాల అధినాయకత్వం పాల్గొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం నాయకులు మాటేటి బాలకృష్ణ గొల్లపల్లి సురేష్ గౌడ్ కిరణ్ పద్మశాలి ఎం జె ఎస్ జిల్లా అధ్యక్షులు సిలువేరు రవి, ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేపీసీ కోఆర్డినేటర్ మేకల సుమన్, వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ కట్కూరి సునీల్, జిల్లా నాయకులు, మురళీకృష్ణ, దామెర శ్రావణ్, సుమన్, కళ్యాణ్ పాల్గొన్నారు.

## భూభారతి,సాదా బైనామ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ...**



మహాదేవపూర్,అక్షిత ప్రతినిధి: బుధవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించారు. భూ భారతి, సాధాబైనామా దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని తహసీల్దార్ రామా రావును ఆదేశించారు. కార్యాలయానికి వచ్చిన భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...భూ భారతి, సాదా బైనామా దరఖా స్తులను వేగవంతంగా పరిశీలించాలని సూచించారు. ప్రతి దరఖాస్తుపై స్పష్టమైన పరిశీలన నివేదిక ఉండాలని తిరస్కరణ జరిగితే, కారణాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. పౌరులకు ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, భూ సంబంధిత ప్రజా సేవలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్ రామారావు, నాయబ్ తహశీల్దార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు బైక్ దొంగలు అరెస్ట్

**సుమారు రూ.20 లక్షల విలువైన 26 బైకులు స్వాధీనం**

**తప్పులు చేస్తే ఏనాటికైనా జైలు శిక్ష తప్పదు**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ హెచ్చరిక**



సూర్యాపేట, అక్షిత బ్యూరో : ఖరీదైన బైకులే లక్ష్యంగా దొంగతనాలు చేస్తున్న ఇద్దరు దొంగలను సూర్యాపేట టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయం లో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి, కేసు వివరాలను జిల్లా ఎస్పీ కె.నరసింహ వెల్లడించారు. బుధవారం తెల్లవారుజామున సుమారు 6 గంటల సమయంలో సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకట్ ఆధ్వర్యంలో టూ టౌన్ ఎస్ఐ సురేష్ తన టీంతో ఖమ్మం ఎక్స్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా,ద్విచక్ర వాహనంపై ఒక వ్యక్తి అనుమానాస్పదంగా వెళ్తుండగా, అతనిని ఆపి తనిఖీ చేయగా చిలుకూరు మండలం కట్టకొ మ్మగూడెం గ్రామానికి వేమూరి కృష్ణ(57)గా గుర్తించి

ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్వర్క్ సిస్టం ద్వారా అతని యొక్క వేలిముద్రలు తనిఖీ చేయగా,అతనిపై సుమారు 150 బైక్ దొంగతనాల కేసులు ఉన్నట్లు గుర్తించి,వెంటనే అదుపులోకి తీసుకొని విచారించగా, సూర్యాపేట పట్టణం, ఖమ్మం, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా పరిధిలో, హైదరాబాద్,అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఖరీదైన బైకులే లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు చేస్తున్నట్లు, మొత్తం 26 మోటారు సైకిల్ లను దొంగిలించినట్లు ఒప్పుకున్నారు. ఈ మోటారు సైకిళ్ల దొంగతనాల్లో 06 మోటారు సైకిళ్లను హెచ్.డి.ఎఫ్.సీ బ్యాంక్ లో సెక్యూరిటి గార్డ్ పనిచేసే నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం ఆర్లగడ్డగూడెం గ్రామానికి చెందిన రేఖల శివ కుమార్(30)తో కలిసి చేసినట్లుగా,25 మోటారు సైకిళ్లను అమ్మడానికి శివకుమార్ ఇంటి దగ్గర ఉంచామని,అందులో ఒక బైక్ అతను ఉంచుకుని, 4 బైకులు నకిరేకల్ మండలంలో అతనికి తెలిసినవారికి అమ్మి, మిగిలిన 21 మోటారు సైకిళ్లను ఎవరికైనా అమ్ముదామని అతని ఇంట వద్దనే ఉంచుకున్నట్లు,ఒక బైక్ తన దగ్గర ఉందని అంగీకరించాడన్నారు. ఏ1 నిందితుడు కృష్ణను తీసుకుని ఏ2 నిందితుడు శివకుమార్ వద్దకు వెళ్లి అతనిని కూడా అదుపులోకి తీసుకొని,అతని ఇంటివద్ద ఉన్న 21 బైకులు, అలాగే ఇతరులకు అమ్మిన 04 మొత్తం 25 బైకులను స్వాధీనపరచుకొన్నామని,కేసు నమోదు చేసి,ఇద్దరునిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరిచి,రిమాండ్ కు తరలించామని చెప్పారు. తప్పు చేసినవారు తప్పించుకోలేరు :ఎస్పీ జిల్లా పోలీస్ శాఖ అనునిత్యం ప్రజల భద్రత,రక్షణ, ఆస్తుల రక్షణలో పటిష్టంగా పనిచేస్తుందని, జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు పట్టిష్టంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, చట్టాల అమలు, నేరాలపై, కేసుల్లో శిక్షల అమలుపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నామన్నారు. అందుబాటులో ఉన్న సాంకేతికత వనరులను సద్వినియోగం చేసుకుని పెద్ద మొత్తంలో కేసులను ఛేదిస్తున్నామని, నేరాలకు పాల్పడితే ఎంతటి వారికైనా జైలు శిక్షలు తప్పవని, చట్టం నుండి ఎవరూ తప్పించుకోలేరని, పౌరులు చట్టానికి లోబడి నేరాలకు పాల్పడకుండా ఉండాలని కోరారు.



**నేరం చేసిన విధానం**

ఏ1 వేమూరి కృష్ణ భార్యాపిల్లలను వదిలేసి జలసాలకు అలవాటుపడి, పట్టణాల్లో రద్దీ ప్రాంతాల్లో ప్రజలు పార్కింగ్ చేసిన ఖరీదైన ద్విచక్ర వాహనాలను రెక్కీ చేసి దొంగలించి ఏ2 రేఖల శివకుమార్ ద్వారా ఇతరులకు అమ్మి లాభం గడించేవారని, వేమూరి కృష్ణకు నకిరేకల్ లో బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్న సమయంలో రేఖల శివకుమార్ తో పరిచయ మేర్పడి, నేను బైకులు దొంగతనం చేసి అమ్ముతుంటానని తెలుపగా, శివకుమార్ కూడా అతనితో జత కలిసి, దొంగతనం చేసిన బైకులు నాకు అప్పగిస్తే నేను అమ్మి పెడతానని తెలిపి, గత కొంత కాలంగా ఇద్దరు కలిసి దొంగతనాలకు పాల్పడ్డారు.

**నిందితుల గత నేర చరిత్ర**

ఏ 1-నిందితుడు వేమూరి కృష్ణపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో, ఖమ్మం, సూర్యాపేట నల్గొండ, హైదరాబాద్ జిల్లాల పరిధిలో సుమారు 150 పైగా బైకు దొంగతనం కేసులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, అనేకసార్లు దొంగతనం కేసుల్లో పట్టుబడి నేరాన్ని అంగీకరించి జైలు శిక్ష అనుభవించి,రిలీజ్ పై వచ్చి మళ్ళీ దొంగతనాలు చేస్తున్నాడని, ఏ2 రేఖల శివకుమార్ పై కేసులను పరిశీలిస్తున్నామన్నారు.

**మోటారు సైకిళ్ల వివరాలు**

సూర్యాపేట టూ టౌన్ -06, మిర్యాలగూడ వన్ టౌన్-09, మిర్యాలగూడ టూ టౌన్-05, ఖమ్మం వన్ టౌన్-02, ఖమ్మం టూ టౌన్-04 మోటార్ సైకిళ్ళు దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నారని ఎస్పీ తెలిపారు.

ఈ సమావేశంలో డిఎస్పీ ప్రసన్నకుమార్, ఇన్స్పెక్టర్ వెంకటయ్య,ఎస్ఐ సురేష్, పట్టణ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనాథ ఆశ్రమంలో అన్నదానం



కోదాడ అక్షిత ప్రతినిధి

కోదాడ పట్టణ పరిధిలో గల శనగల రాధాకృష్ణ అనాధాశ్రమంలో భట్టు ప్రియాంక జన్మదినం సందర్భముగా ప్రియాంక ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ ఛైర్మెన్ భట్టు శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు అనాథ పిల్లలకు ఈ రోజు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవా కార్యక్రమాల్లో బట్టు ప్రియాంక ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు అనాథ పిల్లలకు బీదవారికి చేయూతనిస్తూ ప్రతి సంవత్సరం ఇలాంటి సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భట్టు ప్రియాంక ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ ఛైర్మెన్ భట్టు శ్రీనివాస్ ,వారి సతీమణి భట్టు లీలాబాయి, కుమారులు భట్టు కేవల్ పంత్, భద్రీ పంత్ , కోడలు సిరి పద్మ, డుంగ్రోత్ లాలు,భట్టువెంకటేశ్వర్లు ,భట్టు శివాజీ , రత్నావత్ తిరుమల్ నాయక్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నియోజకవర్గ అభివృద్ధి పనులకు నిధులు కోరిన ఎమ్మెల్యే**



నర్సంపేట అక్షిత ప్రతినిధి : నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. నర్సంపేట నియోజక వర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనల జాబితాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశారు. ప్రతిపాదనలను పరిశీలించిన ముఖ్యమంత్రి, నిధుల విడుదలకు సానుకూలంగా స్పందించారు. నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం త్వరలో నిధులు మంజూరు చేస్తామని ఆయన ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

# చెరువుల పునరుజ్జీవం, సుందరీకరణలో

# మల్లిగవాడ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం..

**మన భవిష్యత్తు తరాలకు ఆస్తులు కాదు మంచి పర్యావరణం, ఆరోగ్యం ,ప్రశాంత జీవితం..**

**గుర్నాధమ్ చెరువు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ..**





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** మియపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ లోని గుర్నాథమ్ చెరువు సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మల్స్ కంపెనీ వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టిన చెరువు పునర్జీవనంలొ భాగంగా సుందరి కరణ , పునరుద్ధరణ పనులు పూర్తయిన సందర్భ ంగా చెరువును బుధవారం రోజు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగ వాడ్ , నెక్సస్ సెలెక్ట్ మాల్స్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ని 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, చెరువుల సుందరికరణ తో స్వచ్చమైన వర్షపు జల సిరులను ఒడిసిపడుద్దా మని, చెరువుల జలకళ తో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే నా ధ్యేయంగా పనిచేస్తానని,చెరువులను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయి ,జీవ వైవిధ్యం పెరుగుతుంది,పక్షులు వలసలు మొదలు అవుతాయి అని, చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని , చెరువులను దత్తత తీసుకొని అభివృద్ధి చేసే వారు కనబడే దేవుళ్ళతో సమానమని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు.

మియాపూర్ లో అన్ని చెరువులకు సుందరికరణ భాగ్యము కలిగినది .త్వరలోనే మియపూర్ రూపురేఖలు మారునని దశ దిశ మారినది అని ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే నా లక్ష్యం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. గుర్నాథమ్ చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు ,సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్ధవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు. మియాపూర్ లోని చెరువులకు నేటి తో దశ దిశ మారినది అని, ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువులను అభివృద్ధి చేపట్టడం జరిగినది అని, మురికి కూపంలాంటి చెరువులకు స్వచ్ఛమైన మంచి నీరు లాంటి చేరువుళ్లుగా తీర్చిదిద్దాడమే ధ్యేయం గా పని చేసి నిరూపించడం జరుగుతుంది అని ,గుర్నాథమ్ చెరువు పునర్జీవనం తరువాత సుజల జలం తో అపురూప దృశ్యకావ్యంగా ఆవిష్కృతమైతదని అనడంలో ఎటువంటి సందేహం లేదు అని , చెరువు కట్ట చుట్టూ చెట్లు పెంచి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. నెక్సస్ సెలెక్ట్ మా ల్స్ సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం చాలా అభినదించదగ్గ విషయం అని, సమాజ హితం ,సమాజ సేవ చేయడం కోసం ముందుకు రావడం చాలా గర్వించదగ్గ విషయ అని, లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్ , సాఫ్ట్ వెర్ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టడం జరుగుతుంది అని, త్వరిత గతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియ చేసారు. అదేవిధంగా చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ , మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం, అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం ,పునరుద్దరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపట్టడం జరిగినది అని పి ఏ సి చైర్మన్ గాంధీ పేర్కొన్నారు చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సింగ్ (కంచె) నిర్మాణం మరియు చెరువు యొక్క అలుగు నిర్మాణము మరియు చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నాం అని ,చెరువు సుందరికరణ మరియు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువచ్చామని అదేవిధంగా ప్రణాళిక తో పనులు చేపట్టడం జరిగినది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు .అదేవిధంగా చెరువులను సంరక్షణిచడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా చెరువును సుందరవనంగా,శోభితవర్ణంగా తీర్చిదిద్దుతామని, అదేవిదంగా చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువుల ను సంరక్షిస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ పేర్కొన్నారు

చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ,చెరువులు కలుషితం కాకుండా, కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తి స్థాయి లోసంరక్షిస్తామని , చెరువు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేసి ,ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని,అలాగే నియోజకవర్గం లోని అన్ని చెరువులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలిపారు. చెరువుల పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని పి ఏ సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగింది. చెరువు చుట్టుపక్కల కాలనీ వాసులు మరియు ప్రజలు చెరువును సంరక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత యుతంగా సామాజిక బాధ్యతో సంరక్షించుకోవలని, చెరువుల పరిరక్షణ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నెక్సస్ సెలెక్ట్ మాల్స్ ప్రతినిధులు జయన్ నాయక్, నిలేష్ సింగ్, నిశాంక్ జోషి, హర్ష, తన్వీర్ షేక్ బ్లాక్ స్టోన్ గ్లోబల్ ఈ ఎస్ జి ప్రతినిధులు ఏరిక్, పారిస్, సిఐటీ సంస్థ ప్రతినిదులు చైతన్య, రాము కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరు కానీ వ్యక్తిని జైలుకు తరలింపు



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధి లో మరిపెల్లి సత్యనారాయణ తండ్రి నరసింహా గ్రామం ముత్తిరెడ్డిగూడెం, మోట కొండూరు మండలం, భువన యాదాద్రి జిల్లా అనే గత కొంతకాలంగా ఉన్న కేసులలో తుంగతుర్తి కోర్టుకు హాజరు కానందుకు తుంగతుర్తి మేజిస్ట్రేట్ శ్రీ గౌస్ పాషా నాన్ బెయిలబుల్ వారంట్ జారీ చేయనైనది. ఈరోజు తిరుమలగిరి పోలీస్ సిబ్బంది అతనిని పట్టుబడి చేసి తుంగతుర్తి కోర్టు ముందు హాజరుపరచగా అట్టి వ్యక్తిని సబ్ జైలు సూర్యాపేట కు పంపనైనది అని తిరుమలగిరి సబ్ ఇన్స్పెక్టర్ ( ఎస్ ఐ ) సిహెచ్ వెంకటేశ్వర్లు తెలియజేసినారు.

## నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి

**ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ**







**వరంగల్, అక్షిత బ్యూరో** ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ,ఇమ్మాకులేట్ కాన్వెంట్ సిస్టర్స్ ఆధ్వర్యంలో నూటాయబై మంది నిరుపేద విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేసే కార్యక్రమం సుబేదారిలోని అసంత భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ మాట్లాడుతూ సంస్థ బాల్య వివాహాల నిర్మూలన, బాలల అక్రమ రవాణా నిర్మూలన, బాలల పైన జరుగుతున్న లైంగిక దాడుల నివారణతో పాటు తప్పనిసరి సెకండరీ స్థాయి విద్యను బాలలకు అందించాలని ఉద్దేశంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఎఫ్ఎంఎం సిస్టర్స్ సహకారంతో బుదవారం ఆయా ప్రాంతాల నుంచి ఆయా పాఠశాలల నుండి గుర్తించిన నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు విద్యాసామాగ్రిని ఎడ్యుకేషనల్ కిడ్స్ ను అందజేశారు.రానున్న రోజులలో విద్యార్థులు తమకు వ్యక్తిగతంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని జీవితంలో ఉన్నతమైన స్థాయిలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిస్టర్ అన్న మేరి, సిస్టర్ అల్బర్ట, సిస్టర్ అమృత సిస్టర్ నిర్మల దితరులతో పాటు ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు టీచర్స్ సంస్థ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ మండలంలో పలువురి కుటుంబాలను ఓదార్చిన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్





**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి బుధవారం నెక్కొండ మండలంలోని పలు గ్రామాలలో సంతాప పర్యటనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె నాగారం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన అనుమాల పెద్ద వెంకటయ్య, పోనకంటి చెన్నమల్లు మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం సూరిపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మాతంగి ప్రభాకర్ చిత్రపటానికి, అలాగే బత్తిని విరస్వామి గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబాలను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సంగని సూరయ్య, ప్యాక్స్ చైర్మన్ మారం రాము, మాజీ జడ్పీటీసీ సరోజ హరికిషన్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేన సారంగపాణి, మాజీ మండల అధ్యక్షులు గాదె భద్రయ్య, నాయకులు మాతంగి రాజు, బానోతు నాగరాజు, చార్ల సుధీర్ రెడ్డి, జల్లే సుదర్శన్, శీలం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ



మహాదేవపూర్ అక్షిత ప్రతినిధి

మహాదేవపూర్ మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు మండల కన్వీనర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈ నెల 26 న ఢిల్లీలో జరిగే రాజ్యాంగ హక్కుల సాధన సభ యొక్క చలో ఢిల్లి పోస్టర్ ను బుధవారం ప్రెస్ క్లబ్ ఆవరణంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాల మహానాడు మంథని నియోజకవర్గ ఇన్చార్జి కందుల రాజన్న హాజరయ్యా. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగం కోసం అమరులైన రోజును ఈ నెల 26న పురస్కరించుకొని,మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ గారి ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగే రాజ్యాంగ సభ హక్కుల సాధనకు పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను కాపాడుకోవాలని అన్నారు. అంతేకాకుండా వర్గీకరణను సవరించాలని,జీవో 99 ద్వారా చేసిన రోస్టర్ పాయింట్ సవరించి 20వ రోస్టర్ లో మాలలకు రెండు పాయింట్లు కేటాయించాలని, దీనికి అన్ని పార్టీలు మద్దతు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల సీనియర్ నాయకులు బుర్రి శివరాజు,మండల కో కన్వీనర్ మంచినీళ్ల రాజబాపు,మండల సభ్యులు బోగె దేవరాజు, గుండు నాగరాజు, సలాం వెంకటరాజు, కొత్తూరు రవి, లేళ్ల చంద్రయ్య , అమురాజీ నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాజేంద్రనగర్ నియోజకవర్గ సమావేశం రాజేంద్రనగర్‌లో సిపిఐ సమావేశం.



రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాజేంద్రనగర్ నియోజకవర్గ సమావేశం రాజేంద్రనగర్ లోని సీపీఐ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు.ఏఆర్ దేవరాజ్ భవన్ కార్యాలయంలో ఎంఏ రియాజ్ అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి, రాజేందర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కామ్రేడ్ పుస్తకాల నర్సింగ్ రావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ పానగంటి పర్వతాలు హాజరు అయ్యారు డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాది మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు హాజరుకానున్న 40 దేశాల ప్రతినిధులు పాల్గొంటారని ఈ సభ విజయవంతానికి మండలంలోని కార్యకర్తలు అధిక సంఖ్యలో ఖమ్మం బయలుదేరి విజయవంతం చేయవలసిన బాధ్యత మనందరి పైన ఉందని ఇప్పటినుండే కార్యాచరణ ముందుకు సాగాలని గ్రామ శాఖలు మండల శాఖలు సమావేశాలు సెమినార్లు నిర్వహించి భహిరంగ సభ విజయవంతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. నియోజకవర్గం లో ప్రజాసంఘాల బలోపేతా నికి ఎప్పటికప్పుడు కృషి చేయాలని సూచించారు రానున్న స్థానిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని జిల్లాలో ఎక్కడైతే మనం పోటీ చేయ తలుచుకున్నామో అన్నారు.అక్కడ కార్యకర్తలు అందుబాటులో ఉండి ఇప్పటి నుండే అన్ని విధాల అభ్యర్థులు గెలిచే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు కన్యగారి నర్సింహారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి గండిపేట్ మండల కార్యదర్శి మల్లేష్ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రా గిరి,బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్య, జిల్లా సమితి సభ్యులు సామి బిటిసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మన్నె ప్రభు, సిపిఐ సీనియర్ నాయకులు శంకరయ్య బాబురావు, రాజేంద్రనగర్ మండల కార్యాలయం కార్యదర్శి జి సత్యం కాజామియా పాండు, రాజు, నాయక్ తదితరులు పాల్గొన్నారు

# త్వరలో పేటలో ప్రభుత్వ వైద్య సేవలు

**చిల్డ్రన్స్ హాస్పిటల్ ను పరిశీలిస్తున్న అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు**



నారాయణపేట, అక్షిత ప్రతినిధి : నారాయణ పేట పట్టణ ప్రజలకు అందుబాటులో వైద్యసేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం పర్ణిక రెడ్డి రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి ఆసుపత్రి ఏర్పాటు చేయించడంతో పట్టణ ప్రజలకు త్వరలో వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.గత కొన్ని నెలల క్రితం పట్టణంలో ఇంటిగ్రే టెడ్ మార్కెట్ భవనములో వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి మాట్లాడిన,హాస్పిటల్ నిర్వహణకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ స్థలం అణువుగా లేదని నివేదించడంతో 'పేట' పట్టణంలోని ప్రభుత్వ చిల్డ్రన్స్ హాస్పిటల్ లోనే వైద్య సేవలు అందించేందుకు ఎట్టకేలకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.అతి త్వరలో పట్టణ ప్రజలకు వైద్య సేవలు ప్రారంభిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వ్యక్తిగత పి.ఏ చిట్టెం.మాధవ్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.సలీం, సీనియర్ నాయకులు గందె చంద్రకాంత్,మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప,సతీష్ గౌడ్ లతో కలిసి బుధవారం వైద్యఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి భిక్షపతి,డాక్టర్. కె.మల్లికార్జున్ పట్టణంలోని పాత బస్టాండ్ దగ్గర ఉన్న ప్రభుత్వ చిల్డ్రన్స్ హాస్పిటల్ భవన సముదాయాన్ని పరిశీలించారు.రాబోయే పక్షం రోజుల్లో ఈ చిల్డ్రన్స్ హాస్పిటల్ ప్రారంభయించడం జరుగుతుందని,హాస్పిటల్ లో రోజువారీగా ముగ్గురు ఎంబిబిఎస్ డాక్టర్లతో ఓ.పి వైద్య సేవలు ,పెషేంట్ లకు అవసరమైన మందులు అందించడం జరుగుతుందని, అదేవిధంగా అవసరమైన వారికి రక్త పరీక్షలు కూడా చేయడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా రాత్రి వేళల్లో అత్యవసర సేవలు అందించే విధంగా డాక్టర్లు ప్రతి రోజు ఈ హాస్పిటల్ లో అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.వైద్య సేవలు ప్రారంభించేందుకు గాను యుద్ధప్రతిపదికన అన్ని మౌలిక వసతులు సమకూర్చడం కోసం అధికారులు చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు.

**ప్రజల ఆరోగ్యంపై ఎమ్మెల్యేకు ప్రత్యేక శ్రద్ధ...**

పట్టణ అధ్యక్షుడు ఎండి.సలీం ఓ డాక్టర్ గా ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం పర్ణిక రెడ్డి ప్రజల ఆరోగ్యంపై చిత్త శుద్ధితో పనిచేస్తూ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పట్టణ అధ్యక్షుడు ఎండి.సలీం పేర్కొన్నారు.చిట్టెం.పర్ణిక రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతనే పేట ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు అందుతున్నాయన్నారు.పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున సుమారు 9 కోట్ల రూపాయలను మంజూరు చేయించారని,ఆ నిధులతో రాబోయే రెండు నెలల్లో ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న పాత ఏరియా ఆసుపత్రి భవనంను కూల్చి వాటి స్థానంలో ప్రసుతి సేవలు,చిన్న పిల్లలకు వైద్యం మరియు అత్యవసర వైద్యసేవలు అందించే విధంగా 30 పడకలతో కొత్త ఆసుపత్రి భవనాన్ని నిర్మించడం జరుగుతుందని తెలిపారు.గత పాలకులు పట్టణానికి దూరంగా జిల్లా ఆసుపత్రి నిర్మాణం చేపట్టిన నోరు మెదపలేదని,ఇప్పుడు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల దృష్టి మళ్ళించి రాజకీయంగా లబ్ది పొందాలనే ఉద్దేశ్యంతో ఆందోళనలను చేస్తూ స్వార్ధ రాజకీయాలు చేస్తున్నారన్నారు.సీనియర్ నాయకులుగా నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు ఇచ్చి ప్రోత్సహం అందించకుండా, ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం వారికి తగదన్నారు.


# నేటి నుండే వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**స్వామివారి కల్యాణ మహోత్సవానికి ముస్తాబైన ఆలయం**

**ప్రారంభం కానున్న 28వ వార్షిక బ్రహ్మోత్సవాలు**







వలిగొండ /అక్షిత న్యూస్: వలిగొండ మండలం సుంకిశాల గ్రామంలోని పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ సహిత 28 వ వార్షిక బ్రహోత్సవాలు ఈ నెల 13 నుంచి ప్రారంభమై. 18 వతేదీ వరకు ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు వెంకటేశ్వర స్వామి ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. భక్తుల కొంగుబంగారంగా విలసిల్లుతున్న ఈ ఆలయాన్ని డాక్టర్ పైళ్ల మల్లారెడ్డి - సాధన దంపతుల దాతృత్వంతో నెలకొల్పారు. నిత్యం అర్చనాధికాలు, అభిషేకాలు, ప్రత్యేక రోజుల్లో హోమాలు, కల్యాణోత్సవాలు ఇక్కడ వైభవంగా నిర్వహిస్తుంటారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో ఏ ఇంట్లో శుభకార్యం తలపెట్టినా, ఏ పని మొదలు పెట్టినా స్వామిని ఆరాధించాకే పనులు ప్రారంభిస్తుంటారు.

**ఆరు రోజుల పాటు జరగనున్న వేడుకలు**

శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు 28వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 13 గురువారం సాయంత్రం నుంచి 18వ తేదీ మంగళవారం వరకు ఉత్సవాలను నిర్వహించనున్నారు. 13న అధ్యయనోత్సవాలు ప్రారంభం, 14న నిత్యార్చన, ప్రబోధిక ప్రబంధ పారాయణం, 15న ప్రాబోధిక, పుణ్యాహవాచనం, 16న న యాగశాల ప్రవేశం, గరుడాధివాసం, కృష్ణావతార అలంకార సేవ, ధ్వజారోహణం, నివేదన, భేరీ పూజా, దేవతాహ్వానం, ఆరగింపు, 17 సోమవారం రోజున హోమం, బలిహరణం, మహాపూర్ణాహుతి, నవకలశ స్నపనం, కల్యాన వేంకటేశ్వరస్వామి అవతార అలంకరణ సేవ, మధ్యాహ్నం 12గంటలకు కల్యాణమహోత్సవం, 18న రథోత్సవం, అష్టోత్తర శతఘటాభిషేకం, నివేదన, తీర్ధ ప్రసాదాల వినియోగం, రుత్విక్ సన్మానంతో ఉత్సవాలు పరిసమాప్తి అవుతాయి. ఈ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు శ్రీ వేంకటేశ్వరస్వామి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడతాయి. కల్యాణం అనంతరం సాయంత్రం గ్రామస్థులతో ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించనున్నారు.

**ముస్తాబైన దేవాలయం**

వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు శ్రీ వేంకటేశ్వరస్వామి ఛారిటబుల్ ట్రస్ట్ ఏర్పాట్లు పూర్తిచేసింది. గోపురాలు, ఆలయ ప్రాకారాలను రంగులతో తీర్చిదిద్ది, విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబుచేశారు. భక్తుల సౌకర్యార్థం చలువ పందిర్లు, మంచినీటి వసతి, తీర్ధ ప్రసాదాల వితరణకు సర్వం సిద్ధం చేస్తున్నారు.

**ఆలయంలో నిత్య పూజలు**

ఆలయంలో ప్రతిరోజు నిత్య పూజలు జరుపబడతాయని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా వాహన పూజలు నవగ్రహ పూజలు జరుపబడతాయని తెలిపారు.

# సజావుగా పంట కొనుగోళ్లు

**విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా బోధించేందుకు అన్ని సౌకర్యాలు కల్పించాలి**

**భూభారతి రెవెన్యూ దరఖాస్తుపై క్షేత్రస్థాయి విచారణ**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**







**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** మొక్కజొన్న పంట కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం చిన్నంబావి మండల కేంద్రంలో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మండలంలో ఎన్ని ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారని వ్యవసాయ అధికారులను ఆరా తీయగా 9500 ఎకరాల్లో సాగు చేసినట్లు బదులిచ్చారు. అనంతరం ఓ రైతు తెచ్చిన మొక్కజొన్న పంట ధాన్యం లో తేమను స్వయంగా తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన పలువురు రైతులు మాట్లాడుతూ తమకు మొక్కజొన్న పంటను విక్రయించేందుకు చిన్నంబావిలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం దూరం అయిందని, అయ్యవారిపల్లిలో మరో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్కు విన్నవించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ రైతుల విజ్ఞప్తిని సంబంధిత మార్క్ఫెడ్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైతే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని బదులిచ్చారు.

**విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా బోధించేందుకు అన్ని సౌకర్యాలు కల్పించాలి**

వెనుకబడిన విద్యార్థులకు పాఠ్యాంశాలు సులువుగా అర్థం చేసేందుకు ప్రారంభించిన కంప్యూటర్ తరగతుల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. బుధవారం చిన్నంబావి మండల పరిధిలోని వెలుగొండ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏఐ ద్వారా బోధన చేసేందుకు తరగతి గదుల్లో సరిపడు కంప్యూటర్లతో పాటు, అంతరాయం లేని ఇంటర్నెట్ సౌకర్యం కూడా కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలలో పీఎం శ్రీ కింద చేపడుతున్న కార్యక్రమాల గురించి ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా పాఠశాలలో ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు.

**భూభారతి రెవెన్యూ దరఖాస్తుపై క్షేత్రస్థాయి విచారణ**

చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారూర్ గ్రామానికి చెందిన 10 మంది రైతులు రెవెన్యూ రికార్డుల్లో భూమి తమ పేరిట ఎక్కలేదని భూభారతి రెవెన్యూ సదస్సులో అర్జీ పెట్టుకున్నారు. 201 సర్వేనెంబర్ లో 7 ఎకరాల 26 గుంటల భూమికి సంబంధించి వారు పెట్టుకున్న అర్జీకి సంబంధించి కలెక్టర్ బుధవారం క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ చేశారు. అర్జీదారుల సమస్యపై రికార్డులను పరిశీలన చేసి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లిన కలెక్టర్కు వెల్టూరు గ్రామ ప్రజలు తమ గ్రామంలో మద్యపానం నిషేధం కొరకు తీర్మానం చేసినట్లు కలెక్టర్ కు తెలియజేశారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ కే శ్రీనివాస్, స్థానిక మండల నాయకులు కళ్యాణ్ రావు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

**విద్యతోపాటు సమాజ సేవ అభినవ్ హైస్కూల్ ప్రత్యేకత**

**అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు**




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** విద్యార్థులుచదువుతో పాటు సమాజ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మంలోని పంపింగ్ వెల్ రోడ్ లోని అభినవ్ హై స్కూల్ స్కూల్లో జరిగిన ఆహార ధాన్యాలు వితరణ కార్యక్రమం సందర్భంగా జరిగిన విద్యార్థులో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖమ్మం నగరంలో అభినవ్ స్కూల్ కు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని విద్యతోపాటు సమాజ సేవ పట్ల విద్యార్థులను చైతన్యం చేసే విధంగా వీరి బోధన సాగుతుందన్నారు. గతంలో ఈ స్కూల్ విద్యార్థులు పలుమార్లు అన్నం ఫౌండేషన్ కు విరాళాలు అందించడం ఎప్పటికీ మరువలేనన్నారు. చిన్న వయసులోనే సేవా కార్యక్రమాల పట్ల వారి దృష్టి మళ్లిం చడంలో ఆ దిశగా విద్యార్థులను చైతన్యం చేయడంలో పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఇదే సేవా దృక్పథాన్ని విద్యార్థులు భవిష్యత్తు లోనూ కొనసాగించాలని సూచించారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్ద పడుతుందని ఆ విధంగా విద్యార్థులను మెరుగైన సమాజాన్ని నిర్మించడంలో ఈ పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషి అందరికీ ఆదర్శం అన్నారు. అభినవ్ స్కూల్ యాజమాన్యం పారుపల్లి రమణ కరస్పాండెంట్ అరుణ కుమారి మాట్లాడుతూ తమ పాఠశాలలో విలువలతో కూడిన విద్యను అందించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పాఠశాల ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు విపత్తుల సమయంలో నిరాశ్రయులకు అండగా నిలిచేందుకు విరాళాల సేకరణ అభాగ్యులను ఆదుకునేందుకు సేవా కార్యక్రమాలు ఇలా ప్రతి కార్యక్రమంలో తమ పాఠశాల విద్యార్థులు ముందు వరుసలో ఉంటారని అన్నారు. ఇదే ఒరవడిని భవిష్యత్తులను కొనసాగిస్తామని తెలిపారు. ఒకవైపు చదువులో ఉత్తమ ఫలితాలు సాధించడంలోనూ తమ విద్యార్థులు అగ్ర స్థానంలో ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ కూతురు కృష్ణమూర్తి విద్యార్థుల ముందు తన మిమిక్రీతో అలరించారు. విరివిగా పెద్ద సంఖ్యలో ఆహార ధాన్యాలు సరుకులు సహకారం ఇచ్చన స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులకు అభినవ్ హై స్కూల్ కరస్పాండెంట్ పారుపల్లి అరుణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లోటస్ టెంపుల్‌లో ఘనంగా ప్రారంభమైన పుష్కర వార్షికోత్సవాలు





యాదగిరిగుట్ట అక్షిత న్యూస్ః

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లోని శ్రీమణిద్వీపేశ్వరీ విశ్వజననీ పరాశక్తి పీఠం,శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం లోటస్ టెంపుల్ లో బుధవారం అంగరంగ వైభవంగా పుష్కర వార్షికోత్సవాలు ప్రారంభమయ్యాయి..14 వ తేదీ వరకు పుష్కర వార్షికోత్సవాలు జరగనున్నాయి. .. మొదటి రోజు ఉదయం 8 గంటలకు ఋత్విగ్వంణము,అంకురారోపణ,అఖండ దీపస్థాపన ,ధ్వజారోహణ,సకల దేవతా ఆవాహన,కలశస్థాపన,నవచండీ పారాయణములు,మూల మంత్ర జపములు, మధ్యాహ్నం 12 గంటలకు యాగశాల ప్రవేశం, కుండ సంస్కారము,అగ్ని ప్రతిష్ఠ,స్థాపిత దేవతాహావనము పూజలతో పుష్కర వార్షికోత్సవాలు ప్రారంభించారు...సాయంత్రం 6 గంటలకు ప్రదోషపూజ,అవధారయలు,తీర్థ ప్రసాద వితరణ చేశారు.వేద మంత్రాలు,మంగళ వాయిద్యాల నడుమ కన్నుల పండుగగా ఆలయంలో పూజలు నిర్వహించారు.. భక్తి గీతాలపనాలు,భజనలు చేశారు...13 వ తేదీ ఉదయం ప్రాతఃకాల పూజ,స్థాపితదేవతా పూజ,స్థాపిత దేవతా హెూమములు,మూల మంత్ర హెూమములు,మూల మంత్ర జపము,నవచండీ పారాయణములు,ఉదయం 10 గంటలకు శ్రీ సుదర్శన నారసింహ హెూమము,11 గంటలకు శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహెూత్సవం తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటలకు ప్రదోష పూజ మంగళ హారతి,అవధారయలు,మంత్ర పుష్పము,తీర్థ ప్రసాద వితరణ...14 వ తేదీన ఉదయం 7 గంటలకు స్థాపిత దేవతా పూజ, ఉదయం 8 గంటలకు శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి మూలమూర్తికి పంచమృత నిజాభిషేకం, శత ఘటాభిషేకము,ఉదయం 10 గంటలకు రుద్రహెూమము,చండీ సప్త శతీ హావనము,మహాబలి నివేదన,మహాపూర్ణాహుతి,కుంభాభిషేకం,ధ్వజావరోహణము,ఋత్విక్ సన్మానం,మధ్యాహ్నం 1 గంటలకు అన్న ప్రసాద వితరణ చేయనున్నారు..లోటస్ టెంపుల్ లో జరిగే పుష్కర వార్షికోత్సవాలకు భక్తులు, స్థానికులు పెద్ద ఎత్తున్న తరలిరావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.....పూజల్లో లోటస్ టెంపుల్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి,ఆర్యవైశ్య నిత్యాన్న సత్ర సంఘం అధ్యక్షులు బెజుగం వెంకటనర్సయ్య, ఉపాధ్యక్షులు బెజుగం శివకుమార్,ప్రధాన కార్యదర్శి ఉప్పల రమేష్,బచ్చు చండీశ్వర్,కార్యదర్శి ఇమ్మిడి శ్రీనివాస్,తిప్పిరిశెట్టి కృష్ణమూర్తి,రావూరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొని పుష్కర వార్షికోత్సవాలు ప్రారంభించారు...పెద్ద ఎత్తున్న భక్తులు తరలి వచ్చారు...

## వానకాలం పంట మిషన్లకే...



**నంగునూరు అక్షిత ప్రతినిధి** రైతుకు తప్పని కష్టాలు మధ్య తరగతి రైతులకు వానకాలం అనుకున్నంత లాభాలు లేకుండా అయ్యాయి మొదట వర్షాలు లేక కాస్త లేటుగా చేసిన ప్పటికిని మొన్నటి తుఫాన్ తో పూర్తిగా చెరువులు బావులు నిండడంతో పొలాల నిండా నీరు కావడంతో వరి కోపిచ్చే మిషన్లకు టు వీలర్ కాక ఫోర్ వీలర్ తో వరి కోపిచ్చే వరకు మరింత ఎక్కువ తో డబ్బులు చెల్లించడం అవుతుందనీ, ఎకరం రెండు ఎకరాలు భూమి ఉన్న రైతులు తమ పంట వరి కోత మిషన్లకు, ట్రాక్టర్లకు కూలీలకు, మందులకు సరిపోతు ందని చేసిన కూలి కూడా రావడం లేదని మండలం లోని పలు గ్రామాల రైతులు తమ బాధను వ్యక్తం చేస్తూన్నారు.

# పదో వంతు సేవ చేస్తా

## సింగాటం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ



గజ్వేల్, అక్షిత ప్రతినిధి : గజ్వేల్ మండలంలోని సింగాటం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు గ్రామానికి చెందిన కీసరీ జీవన్ గౌడ్ తన సొంత ఖర్చులతో షూస్ ను పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ మాట్లాడుతూ సమాజం యొక్క సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు బాగుపడతాయి కావున యువకులు తమ సంపాదించిన డబ్బులో కొంత భాగాన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనలో భాగస్వాములు కావాలని తెలియజేశారు. అదేవిధంగా దాత జీవన్ గౌడ్ మాట్లాడుతూ మా తండ్రి లక్ష్మణ్ గౌడ్ మాకు చిన్నప్పుడు సూచించిన విధంగా తను సంపాదించిన డబ్బు నుండి 10 శాతం సమాజ సేవకు ఉపయోగిస్తున్నానని దాంట్లో భాగంగానే మా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ చేయడం జరిగిందని, ఇకముందు కూడా పాఠశాలకు ఏ విధమైన సహాయ, సహకారమైనా అందించడానికి ముందుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుకునూరి శేఖర్, యశోద కృష్ణ, వసంత, రవీనా, గ్రామ ప్రజలు శ్రీనివాస్, సాయి, నజీరుద్దీన్ ,బషీరుద్దీన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

## భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్



వనపర్తి, అక్షిత ప్రతినిధి : రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్లు (రెవెన్యూ)లతో భూ సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సు ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాదా బైనామా, భూ భారతీ ద్వారా వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. 60 రోజుల వ్యవధి దాటిన భూభారతి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్ వివరిస్తూ వనపర్తి జిల్లాలో రెవెన్యూ సదస్సు ద్వారా 4110 దరఖాస్తులు వచ్చాయని ఇందులో 30,672 ఎకరాలు కవరేజీ అయినట్లు తెలిపారు. ఇప్పటివరకు 5863 ఎకరాలు అప్డేట్ చేసినట్లు చెప్పారు. సాదా బైనామా 8120 వచ్చాయని ఇందులో ఆర్డీఓ లాగిన్ ద్వారా 353 దరఖాస్తులు పరిష్కారం అయ్యాయని వాటిని తహసిల్దార్ లాగిన్ నుండి ఆర్డీఓ లాగిన్ కు త్వరగా పంపే విధంగా ఆదేశాలు ఇస్తామన్నారు. భూభారతి దరఖాస్తులు 1938 వచ్చాయని, 15 రోజుల వ్యవధి దాటిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఎ.డి సర్వే ల్యాండ్ బాలకృష్ణ, సెక్షన్ సూపరింటెండెంట్ లు, ఎ. ఒ భాను ప్రకాష్ తదితరులు వి.సి.లో పాల్గొన్నారు.

# పేదింటి కల ఇందిరమ్మ ఇళ్లు

## ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణాల వేగవంతానికి స్పెషల్ డ్రైవ్

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి






నిజామాబాద్,అక్షిత ప్రతినిధి : నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా, స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. లక్ష్య సాధనకు కృషి చేయకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, డబుల్ బెడ్రూంల పంపిణీ ప్రక్రియ పై కలెక్టర్ ఎంపీడీఓలు, హౌసింగ్ ఏఈలు, ఎంపీఓలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి, ఇప్పటివరకు గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యలు ఏమిటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలలో వెనుకంజలో ఉన్న ఆయా మండలాల అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశం చేస్తున్నప్పటికీ, ఎందుకు పురోగతి సాధించడం లేదని నిలదీశారు. వారం రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని సూచించారు. మంజూరీలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలన్నారు. లాగిన్ విషయంలో, ఇతరాత్ర ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు ఉన్నా, వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. బిల్లుల చెల్లింపులలో సాంకేతిక సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండేందుకు లబ్దిదారుల వివరాలు ఆధార్ కార్డు వివరాలతో సరిపోలి ఉన్నాయా అన్నది పరిశీలించుకోవాలని, ఏవైనా మార్పులు అవసరం ఉంటే ఆధార్ అప్డేషన్ చేయించాలని అన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. తాను ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిపై క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తానని, ఎప్పటికప్పుడు స్పష్టమైన పురోగతి కనిపించాలని అన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్ అంకిత్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఈఈ నివర్తి, డీఈ గంగాధర్, తదితరులు, పాల్గొన్నారు.

# కూలిన డ్రైనేజీ లైన్లతో తీవ్ర ఇక్కట్లు

## తక్షణ పైప్‌లైన్ పనులకై కార్పొరేటర్ వినతి



సుల్తాన్ బజార్, అక్షిత న్యూస్ : జంబాగ్ డివిజన్‌లోని స్వాతి ధాబా లేన్, హనుమాన్ టెక్డి లేన్, హిందీ నగర్ ప్రాంతాలలో కొత్త డ్రైనేజీ పైప్‌లైన్ల అత్యవసర ఆవశ్యకత గురించి జంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బి (హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్) జనరల్ మేనేజర్ (రెడ్ హిల్స్)కు ఒక వినతి పత్రం సమర్పించారు. భారీ వర్షాల కారణంగా సమస్య తీవ్రం ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా, ఈ ప్రాంతాల్లోని పాత డ్రైనేజీ లైన్లు పూర్తిగా కూలిపోయాయి. దీంతో మురుగు నీరు రోడ్లపైకి చేరి, ఆ ప్రాంతంలో తీవ్రమైన దుర్వాసన, ఆరోగ్య ప్రమాదాలు మరియు ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కూలిన పైప్‌లైన్ల వలన నివాసితులు అనుభవిస్తున్న తీవ్ర ఇబ్బందులను కార్పొరేటర్ జైస్వాల్ హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బి దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే పనులు ప్రారంభించాలని అభ్యర్థన ఈ నేపథ్యంలో, ప్రజల క్షేమం, సౌలభ్యం దృష్ట్యా, ఈ సమస్యను త్వరగా పరిష్కరించడానికి కొత్త డ్రైనేజీ పైప్‌లైన్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆయన హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బి జనరల్ మేనేజర్‌ను అభ్యర్థించారు. ఈ సమస్య పరిష్కారం కోసం రాజ్‌కుమార్, రఘు, సందీప్, ప్రవీణ్, శ్రీకాంత్ నాయకులు పాలుకోనారు

# దివ్యాంగులు, వృద్ధుల సమస్యలపై ప్రత్యేక ప్రజావాణి

## దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి : వృద్ధులు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో గతంలో వచ్చిన పెండింగ్ దరఖాస్తుల వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం అర్బన్ తహిసిల్దార్ కార్యాలయంలో ప్రతినెలా మొదటి బుధవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల వలన రెండవ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి ఆమె వృద్ధులు,దివ్యాంగుల సమస్యలను శ్రద్ధగా విని, ఫిర్యాదులను స్వీకరించి, మొదటి ప్రాధాన్యతగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా 20 మంది దివ్యాంగులు, 7 గురు వృద్ధులు తమ సమస్యల వినతీ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని వారం రోజులు నిర్వహించే కార్యక్రమాల పోస్టర్ ను ఆమె ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు, నాగభూషణం, రాజసింహుడు, శివ్వన్న పంతులు, అంజయ్యచారి, పాండురంగం, నాగేంద్రస్వామి, తదితరులు పాల్గొన్నారు.